# గోలకొండ పత్రిక

౧౯౨౮

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2186

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర ఫాల్గుణ శు॥ ౪ శనివారము (౨౫ ఫెబ్రివరి ౧౯౨౮) } సంచిక ౮౦

## ఆంధ్రోద్యమము

—

శ్రీ శేషాద్రి రమణకవులు

—

నిజాంరాష్ట్రమున కేంద్రసంఘము స్థాపింపబడినది మొదలు భాషా విషయికముగ దేశమునందంతటను మంచి యభిమానము కలిగెననుటలో సంశయము లేదు. అంతరాయముల కొలంది క్రొత్తదగు నీ సంవత్సరంబున సెలవులలో కేంద్ర సంఘ పక్షమున కార్యక్రమము నిర్ణయింపబడుట దేశాభ్యుదయ సూచకమనుటలో సందేహము లేదు. రంజాను సెలవుల తరువాత, అన్ని విధముల సద్వ్యయమునకు వ్యాప్తికి దగినదిగా నున్నది. ఇంచుమించుగా గొంచెముగ నుండలున్నను ప్రయాణములకనుకూలముగు తరుణము. కర్షకులు వ్యవసాయమును గావించికొని ఫలసాయముల నింటికి జేర్చుకొనుటయు, భూస్వాములు ధనము విరివిగా వ్యయము సేయుటకును ననుకూలముగు సమయమునందు కేంద్ర సంఘ పక్షమున నెంత చేసినపని జరుగవలసిన యవసరము. మాకు దోచినంతలో ప్రచారకులు, కార్య నిర్వాహకులు, అక్కడనుండుచు కొన దగినవియు ఆచరణము నుంపదగినవియునగు కొన్ని సూచనలు గావించుచున్నారము.

### గ్రంథాలయముల విషయము

కొన్ని గ్రామములలో గ్రంథాలయములు నామమాత్రము నకు నున్నవి. సొంత భవనములు లేకపోవుటయు గ్రామస్థులు విశేషించి శ్రద్ధ కలుగజేసికొనక పోవుటయు, ఈ సుధ్యజరిగిన దొరతనము వారి యలజడియు గ్రంథాలయోద్యమము వెనుకబడునటు చేయుటకు గారణమైనది. పడిపోయిన గ్రంథ నిలయములు తిరిగి నెలకొల్ప వలసిన యవసరము కలదు. క్రొత్త గ్రంథనిలయములు నెలకొల్పుటకంటె నిదికొన్ని రెట్లు సులభము. మఱికొన్ని చోట్ల యసాధ్యము. ఉభయ పక్షములవారికి నచ్చజెప్పి తగులుకొన్నట్టు సామాన్యమైనది కాదు. ఒక గ్రంథాలయ విషయము కలదు గాక యుండక పెద్దపెద్దవారిచే వివాదాంశములు పైనవేసికొని పరిణామము గ్రంథాలయము మూసి వేయుటగా కొన్ని తావుల గలదు. కేంద్రసంఘ కార్యదర్శిగారు ఇదివఱలో నివేదించిన సూచనల ననుసరించి గ్రంథ నిలయములను సర్వ సమ్మతముగ పునరుద్ధరణము గావింపవలసి యున్నది.

### తాళపత్రగ్రంథములు

ఇది మా కభిమానాంశము. ప్రాచీనములగు నింకను వెలుగునకు రాని శ్రేష్ఠములగు మహాగ్రంథములెన్ని యో మన గృహములలో మురుగుపడి చివికి శిథిలించిపోవుచున్నవి. ప్రతి లిఖితగ్రంథము భాషా సతికి ఆ మూల్యభూషణము. ఇది పనికివచ్చును, ఇది పనికిరాదు, అచ్చుపడినది గదా యని ఏ గ్రంథమునైనను విడిచిపెట్టరాదు. కావున సతికన్ని గ్రంథములు అన్ని కన్నులు. మనలో ప్రతులు వ్రాయు శక్తి యీ తరమున అంతరించినది. ముద్రిత గ్రంథములు వచ్చినపిదప వ్రాతపని యంతరించినది. ఇంతవఱకు వ్రాసియుంచిన వి భిద్రము చేయుకున్న భాష కెంత యనరాని యనిష్టముగలుగును. వీని యుపయోగమును గూర్చి మఱియొక వ్యాసములో వ్రాసికొందుము.

### ప్రజాసంస్థలు

పత్రికలు గ్రంథమాలలు ప్రజాసంస్థలు వీనిపయి విచారణము చేయవలసిన బాధ్యత కేంద్ర సంఘమువారిది. తెనుగుపత్రిక పూర్తిగా ఆగిపోయినది. త్రిలింగ యెంత కాలముక్రిందనో పడిపోయినది. ఈ పత్రికలను నిలువబెట్టుట కేమైన మార్గము లున్నవేమో విచారించి కర్తవ్యము సూచించు బాధ్యతయు, అవసరమైన కొంత గ్రాంటు నొసంగి నిలువబెట్ట వలసిన బాధ్యత కేంద్రసంఘముదే. తమ ప్రచారములో బహుళ వ్యాప్తిగూడ అత్యవసరముగుంచుకొనుట కేంద్రసంఘమువారి విధి. పిలగిరిలో వ్యాసములుగల భాగము తగ్గిపోవుటయు కొన్ని విషయము పత్రికా దుర్బలతకు గారణము. గోలకొండ దినపత్రిక యగుటను ప్రోత్సహించు లున్న లేమా విచారింప వలసియున్నది. ఇటులే గ్రంథమాలలనుగూర్చి విచారించి నివేదిక నొసగుటయు అభ్యుదయ సూచకములగు సలహాల నొసంగుటయు చాల అవసరమై యున్నది.

### మూలధనము

కేంద్ర సంఘమునకు ద్రవ్యము లేదనిచెప్ప నవ్వుదు. నిజాము రాష్ట్రము అంతటి పక్షమున తన్ను యీ ప్రధాన సంస్థకు మూలధనము చాల యవసరము. గ్రంథాలయ శాఖ, పరిశోధక శాఖ, ప్రచారక శాఖ యిగ నిర్వహింపవలసి యున్నవి. పడిపోవుచున్న సంస్థలు నిలువబెట్టుటయు విద్యార్థులకు విద్యాదికములకు పతకములు నొసంగి సత్కరించుటయు దేశభాషా విషయిక గ్రంథములు వ్రాయించి గ్రంథకర్తల ప్రోత్సహించుటయు నవసరమై యున్నది. తక్కువ గాకుండ ౭౫ లక్ష రూపాయలైన మూలధనముండుట యవసరము. అప్పుడు బ్యాంకి వడ్డి సంవత్సరమునకు రు ౬౦౦౦లు తక్కువలేక వచ్చును. ప్రతి సంవత్సరము సంపాదించు ధనముతో కార్య నిర్వాహక వ్యయములు జరిగింపవచ్చును. శాశ్వతమైన సేవ కేంద్రసంఘము గావించుటకు మంచి వీలు కల్గును. నాయకులు కేంద్రసంఘమునకు మూలధనము సేకరించుట చాల యవసరము. ఎప్పటికప్పుడు కొంచెము పనిసాగించి సంతసించుటకంటె మూలధనము అవసరకాలములో తోడుచేయుటలో నాయకులందఱు కొంతకాలము పాటుపడిన ఆంధ్రోద్యమ విధి నవోదయమున శాశ్వతముగా నడువగలదు. నిధి భిక్షకులు పల్లెవ్రజ పోయి దేశమంతటను దిరిగినయెడల ధనము లభించును. ప్రస్తుత కాలమున నిజాము రాష్ట్రీయుల వలె ప్రజా సంస్థలకు విరాళములొసంగువారలేరు. ఇందు ప్రత్యేకించి యాంధ్రుల సంస్థలపై నభిమానముగలవారు తక్కువయే గాని అంతమాత్రమున నిరుత్సాహ పడ నవసరములేదు. ఒకచోట గాకున్న పదిచోటుల కేగవచ్చును. ఇంటికొక రూకయిచ్చిన నిల్లిలికొక దర్శించుదుగును.

—

## మాంసాహారము

యాత్రికుడు

I

నేడు ప్రపంచమున నూటికి ౯౦ మంది మాంసాహారులే. భారత దేశమందు తప్ప, యితర దేశము లందే తెగవారిలో గాని శాకాహారమును ధర్మసూత్రముగ పరిగణింప బడుటలేదు. జపానులోను, చైనాలోను కోట్లకొలది బౌద్ధ మతావలంబకులున్నను వారిలో హిందూ బ్రాహ్మలవలె పట్టింపు మాంసాహారము పట్లలేదు. మన దేశమందును, దక్షిణదేశపు బ్రాహ్మలు (ఆంధ్ర, తమిళ, కర్ణాటకుల) వలె ఉత్తర దేశ బ్రాహ్మణులు శుద్ధశాకాహారులు కారు. బంగాళీ బ్రాహ్మలందరు చేపలు తిందురు. వారిలో కొన్ని తెగలవారు మాంసమును తిందురు. ఓఢ్రదేశపు బ్రాహ్మణులందరు మాంస భక్షకులు. ఇస్లాము, క్రీస్తు మతావలంబకులందరు మాంసాహారులే యని వేరుగా చెప్ప నక్కరలేదు.

### శాకాహార ప్రారంభము

ఒకప్పుడు ప్రపంచమందలి జాతులన్నియు మాంసమును భుజించుచుండెను. అది అడవి కాలము నాటిమాట. ఆ దినములలో మానవుడు మిక్కిలి అనాగరికపు అవస్థలోనుండెను. వేద్యము, ఇండ్లు కట్టుకొనుట, వస్త్రములను ధరించుట, యుక్తముగ వంటచేసికొనుటకూడ ఎరుగడు. వేటాడిన జంతువుల మాంసమే యతని యాహారముగ నుండెను.

అటుపైని నాగరికము ప్రబలినకొలది కొందరు కూరల వాడుక హెచ్చెను. వివిధములగు శాకములు కృషికై ప్రత్యేకముగ తోటలు వేయ మొదలిడెను. కాని మాంసమును భక్షించుటమాత్రము మానలేదు. ఈజిప్టు, అస్సీరియా, పెర్షియా, గ్రీసు, కార్థేజి, రోము, మున్నగు నాగరిక దేశము లన్నిటిలోను మాంసాహారము ప్రబలముగనుండెను. పాశ్చాత్య ఖండములలో నేడును అటులనే యున్నది.

### భారత భూమి

కాని భారతదేశమున మాత్రము ఈ విషయమున కొంత పరివర్తనము జరిగెను. ఋగ్వేద కాలము నాటి ఆర్యులందరు మాంసమును భుజించుచుండిరి. ఇంతేకాక నేటి బ్రాహ్మలు శివశివాయని (అయ్యంగార్లయినచో, కేశవా యనుచునో) చెవులు మూసుకొని, విసర్జించు ఆచారములు కూడ ఆ దినములలో నుండెను. ఇది రమేశచంద్ర దత్తుగారి "ప్రాచీన భారతనాగరికత" యను గ్రంథమువలన తెల్లడికాగలదు. పురాణములలోకూడ ఈవిషయమున కొంతవరకు తార్కాణములు గలవు. అతిథులు రాజులకు, ఋషులకు విలువబడుచుండిన అవసరములందు మాంస భక్ష్యములు ప్రత్యేకముగ సిద్ధపరచబడెను. ఇట్లు భారత భూమికూడ ఒకప్పుడు పూర్తిగ మాంసాహారమును స్వీకరించుచుండెను.

### మాంసాహార నిరసనము

కాని క్రమముగ నాగరికత ప్రబలినకొలది, ఆధ్యాత్మిక దృష్టి భరతఖండమున యభివృద్ధి చెందెను. శాకాహారులగు మహర్షులు బయలుదేరిరి. వారి శిష్యులు, అనుచరులు, వారి త్రోవనే పోవుచుండిరి. ఇది కేవలము ఎవరివారి యిష్టముపై ఆధారపడి యుండెను. కాని, యొక బద్ధ నియమముగ నేటివలె యుండెనని పరిగణింప బడినట్లు తోచదు. కాని ఈ శాకాహార మాత్రముపట్ల విద్యాధికులలోను, ఉత్తమ తరగతుల వారిలోను క్రమముగా అభిమానము హెచ్చుచుండెను. కొన్ని జాతులవారిలో, ముఖ్యముగ వైదిక కర్మ నిరతులలో, ఇది యొక ఆచారముగకూడ పరిణామమొంది యుండవచ్చును. కాని యింకను అది యొక ధర్మసూత్రముగ మాత్రము అధికారము పొందలేదు.

### బుద్ధుడు

ఇట్టి తరుణమున బుద్ధుడు భారత రంగమున

ప్రతిపాదించిన అహింసా వ్రతమే యాతని ముఖ్యమత ము అతని కర్మ వేదాంతము, నిర్వాణ సూత్రము గాథలలో మాత్రమే బాగుగ ప్రాకెను. సామాన్య జనులలో ప్రబలముగ నాటిన ధర్మము అహింస. ఈ యహింసయను పదములో నిమిడ్చిన అనంత భావమే బుద్ధుని విజయమునకు కారణము. జీవకోటి పట్లయా మహనీయుని అపారమగు కరుణయే యాతని మహా పుర గుణ విశేషము. ఈ ధర్మమే పామర జనుల హృదయాంతరాళమున, నిగూఢ భక్తితో, నిశ్చల శక్తితో నాటుకొనెను. మానవుని పట్ల ప్రేమతో పాటు జీవకోటి యెడ కరుణరసము ప్రబలెను. నాటి నుండియు మాంసాహార నిరసనము, శాఖాహార భోజనము దృఢముగ, ధర్మసూత్రముగ నిలిచి పోయెను. హిందూ బ్రాహ్మణులు బుద్ధదేవుని మ్లేచ్ఛుడని దూషించిరి; అతని చరులను పాషండులని హింసించిరి; బౌద్ధమతముల నాశనము జేసిరి; బౌద్ధ మతమును దూరముచేసిరి. కాని మహత్తరమును, పవిత్రమునునగు అహింసా ధర్మమును మాత్రము చంపలేకపోయిరి. శుదకు విజేతయగు బ్రాహ్మణ మతమే పరాజితయగు బౌద్ధమత అహింసా ధర్మమును స్వీకరించెను స్వీకరించి, నాటినుండి భక్తితో, పట్టుదలతో పోషించుచు న్నది. బుద్ధుని ప్రబల శత్రులుగ పేరొందిన బ్రాహ్మణులే బౌద్ధ ధర్మ ప్రబల పాలకులుగ నుండుట వోద్య ముకదా! కాలమహిమ!

## ఇతర దేశములు

ఇతర దేశములలో శాఖాహారమొక మత ధర్మముగ పరిణామ మొందలేదు. మాంసాహారము నక్కడక్కడ కొందరు మహనీయులు మాత్రము నిరసించిరి. ప్రజా సామాన్యములో నిట్టి భావమే లేదు భారత దేశమున మాంసాహారు లనేకులున్నను, వారందరును ఇది శాఖాహారము కంటె హీనమైనదే యని వారి మనస్సులలో తలంచుచుందురు కాని యీ భావమే పాశ్చాత్యులలో శూన్యము. ఇప్పుడిప్పుడు శాఖాహార ప్రచారమా దేశములలో జరుగుచున్నది. సంఘ ప్రత్యేక సంఘములు స్థాపింపబడి యున్నవి. అవి పుస్తకముల మూలమునను, కరపత్రముల మూలమునను, పత్రికలను వ్రాసియు, ఉపన్యాసము లిచ్చియు ఈ యుద్యమమునకు ప్రచార మొసగుచున్నవి

## జీవ హింస

మాంసాహారము కూడదని పలుకుట కనేక కారణములు గలవు వానిలో జీవహింస యొకటి. మనుష్యుని బాధించు పులులు, సింహములను మనము ఘాతుక మృగములనియు, క్రూర జంతువులనియు జెప్పెదము. కాని సాధు జంతువులను, నోరులేని పక్షులను ప్రతిదినము లక్షల కొలది ప్రపంచమందంతట మానవుడు చంపుచున్నాడే ఇది ఘాతుక కృత్యము కాదా?

ఇంతియే కాదు జీవహింస నొనర్చు జంతువులు నైసర్గికముగ యుట్టిపనిని నభిలషించుచు దాని కలవాటుపడి, వేరు ఆహార విధానము నేర్పరచుకొనని విచక్షణాజ్ఞానము లేని జంతువుల చేయుచున్నవి. చిన్న ప్పటినుండి ప్రయత్నించినను, ఈ మాంసాహార జంతువులను శాఖాహారులుగ మనము చేయజాలము సింహములను, పులులను, అడవి ఆలములను, కంద మూలములపై మేపిన జీవించునో లేదో ఏనక్కడను వారి జంతు ప్రదర్శన శాలాధికారులును, జంతు పోషకులును పరీక్ష సలుపలేదు అది విఫలమని ఎవరిని కాలోలు వారట్లు చేయలేరు!

## మానవునికి వేరు ఆహారములు గలవు

కాని మానవుని విషయమున ఇట్టి నిర్బంధము కానవచ్చుట లేదు అతడు మాంసమును విసర్జించి, కేవలము శాఖాహారము పైననే ఆరోగ్యకరముగ నివసింప గలడు ఆహార పద్ధతులను మార్చుకొనగలడు. కొందరు నేటికిని ప్రబలముగ మాంసాహారులు, కొందరు కేవలము శాఖాహారులు; మరికొందరు మిశ్రమాహారులు; కొందరు ఫలాహారులు. ఈ పద్ధతుల నవలంబించు వారందరును ఆరోగ్యముగా నేయున్నారు. గాంధీ మహాత్ముడు కేవలము వేరు సెనగపప్పు, పాలు మీదనే కొంతకాలము గడిపెను. దీనిబట్టి తేలునదేమని మానవుడు తన ఆహార పద్ధతులను మార్చుకొని సుఖముగ నుండగలడు జంతువులవలె గాక, మానవునకు మాంసాహారము కేవల మవసర విధానము కాదు.

## జీవహింస ప్రకృతిధర్మము

కొందరిట్లు వాదింతురు:—హింసయే ప్రకృతి సూత్రము. పురుగుల దిని పక్షులు బ్రతుకుచున్నవి. చిన్న పక్షులజంపి డేగవంటి పెద్దపక్షులు జీవించుచున్నవి జంతు జాలములోను ఒక జాతి జంతువులను జంపి వేరొక జాతి జంతువులు మనుగడ గడుపుచున్నవి చేపలలో గూడ నటులనే జరుగుచున్నది మానవుడీ ప్రకృతి ధర్మము ననుసరించుటలో తప్పిదమేమి?

## ప్రకృతి నధిగమించి జీవింపవలెను

కొట్టమొదట హింసయే ప్రకృతి ధర్మమని నిర్ధారణ చేసుకొనుట కష్టము. అది ప్రకృతి విరసనమని (Freak of nature) ఏల భావింపరాదు? హింసను ప్రకృతి ధర్మముగ భావించినను, ఈ హీన ధర్మమును మానవు డవశ్యము పాలింపవలెనా? ప్రకృతి బద్ధమగు ప్రాణులలో బుద్ధి (Reason) శూన్యము. అవి కేవలము నైసర్గిక ప్రోద్బలము (Instinct) చే ప్రవర్తించుచుండును కాని మానవుడు బుద్ధి వివేకములుగల జీవి ఈ బానిస నిర్మూలించి ప్రకృతిని అతిక్రమించి ఏల ప్రవర్తింపరాదు?

## ప్రకృతిని జయించుటయే నాగరికత

అదియునుంగాక, మానవుడనేక విషయములలో ప్రకృతి ప్రోద్బలమును ఉల్లంఘించి, ప్రకృతికి కేవలము దాసుడుగా నుండక, చరించుచున్నాడు మన వివాహ విధులు, నైతిక సూత్రములు, సాంఘిక కట్టుబాటులు ప్రకృతి ధర్మ విరుద్ధములు. మానవకోటి నాగరికత. కల్యాణమును కోరి మన మటుల జేసితిమి. అటులనే మనమీ విషయమునుగూడ నేల వర్తింపరాదు? ప్రకృతిని జయించుటయేకదా నాగరికత!

## శాఖాహారము హింస కాదా?

మరికొంద రితివిధ వాదింతురు:—చెట్లలో మాత్రము జీవము లేదా? మొన్నటి జగదీశచంద్రబోసుగారి పరిశోధనవలన చెట్లు నిగురించుననియు, వానికి కూడ సంతోష సంతాపములు గలవనియు, విశదమైనవి గదా, తేలినది అట్టి శాఖాహారమువలన మాత్రము జీవహింస కలుగదా?

## యుక్తివాదన

ఇది మాట పెరుగుటకు పలుకు యుక్తి వాక్యము గాని ఒక శుభమాత్ర స్థాపనావాదము కాదు ఇట్లు వాదించు వారికే వారివాదములోని వెలితి తెలియును.

## హింసలో వ్యత్యాసము

అయినను వాదమునకైనను, వృక్షహింసయు, జంతుహింసయు, నొక్కటే యని చెప్పుట సమంజసము కాదు. వివిధ ప్రాణుల చైతన్య మొక్కతీరున నుండదు వృక్షముల చైతన్యము మిక్కిలి మంద మైనది; జంతువుల చైతన్య మంతకంటె తేజమయినది; మానవుని చైతన్యమన్ని జీవరాశులకంటె తీక్ష్ణమైనది. ఒక్క పరుషవాక్యము మనుష్యుని మిక్కిలి వ్యధపెట్టగలదు; తెలివిగల పశువు [కుక్క, గుఱ్ఱము] లో ఇంచుక వంతు కలిగించును కాని చెట్లలో నెట్టి భావమును పుట్టింపనేరదు. సన్నని బెత్తమువలని దెబ్బ మానవునకు బాధ కలిగించును. ఆ దెబ్బ యొక్క ఎనుమును పీడించును మానవునకు కలిగినంత బాధ ఎనుమునకు కలుగకపోవచ్చు దానికి ముల్లుకఱ్ఱతో పొడిచిననే. ఈ ముల్లుకఱ్ఱ పోటు వలన వృక్షములకు బాధయే కలుగదు. జంతువుయొక్క అంగమొకటి నఱికిన అది జీవితకాలమంతయు వికలాంగియై యుండవలసినదే. దానివలన దాని ప్రాణమునకుకూడ ఒక్కొక్కప్పుడు హాని కలుగవచ్చును కాని ఒక చెట్టు కొమ్మలు నఱికిన యది చచ్చిపోదు కొమ్మ నఱికినచోట మరల చిగురులతో శాఖలు పుట్టుచుండును.

## ఉత్తమ ఆహార విధానము

దీనివలన తేలునదేమి? ఎట్టి విధముగ హింసలేక నే మానవుడు జీవింపలేడు సత్యమే మనము పీల్చు వాయువువలన ఎన్ని సూక్ష్మజీవులు వినాశ మొందుచున్నవో ఎరిగెదరా! మనము త్రాగునీటిలో ఎట్టి ప్రాణులు మడియుచున్నవో చెప్పగలమా? అట్లని మన జీవన వ్యాపారములను నిరోధింప లేముకదా. అందుచే దేనివలన అత్యల్పమగు జీవహింస గలుగునో, అట్టి జీవిత విధానమును నవలంబింపవలెను మాంసాహారమువలన జంతువులకు గలుగు బాధకంటె, శాఖాహారమువలన చెట్లకుగలుగు వ్యథ ఎన్నియోరెట్లు స్వల్పము. మొద్దుబారి, భావనాశూన్యమగు చెట్లను జంపుటకంటె విలవిల దన్నుకొనుచు, వేదనాభరితధ్వనులు, ఆరావములు సలుపగలుగు బలహీన జంతువులను నఱకుట ఘోరముకాదా!

## ఘోర పశుబలి

ప్రపంచమున నేడు జరుగుచున్న జంతుహత్యను గాంచినచో, ఎంతటి రాగుండెయైనను చలింపక మానదు యూనివర్సిటీ కాలేజు

[ఖండము] లో ప్రొఫెసరుగానున్న ప్రొఫెసరు న్యూమను గారు పాశ్చాత్య దేశములలో జరుగుచున్న పశుబలిపూర్తి ఈ క్రింది విశేషములు తెలుపుచున్నారు:—

మాంసము తెగనమ్మెడు నొకపెద్ద కంపెని లో ప్రతిదినము జరుగు పశుబలి:—

౧౫ మైళ్ల పొడుగున బారులుగ పోవుచున్న ౧౦ వేల ఆవుల వరుసను భావింపుడు; వాని వెనుక ౧౩ మైళ్లు పొడుగున ౨౦ వేల గొఱ్ఱెలను పోనిండు; వాని వెనుక ౧౬ మైళ్ల పొడుగున ౩ వేల పందులను తరుముడు; అటుపైని ౬ మైళ్ల తరువాత ౩౦ వేల కోళ్లగా నిండు, ఈ జంతుసమూహములు ౫౦ మైళ్లు ఆక్రమించుచు బారులుతీరి నడిచినచో ఒక స్థలము చేరుటకు ౨౦ దినములు పట్టును; ఈ అపారజీవరాశిని నిత్యము అందులో వారు ఒక్కదినమున చంపుచున్నారు

చికాగో నగరమున ఒక్క కంపెని మాత్రమే గోవులు, గొఱ్ఱెలు, పందులు కలిపి ౯౦ లక్షల జంతువులను ఒక్క సంవత్సరములో బలిచేయును. వీనిని చంపుటకు ౧౫౩౩ మంది మనుష్యుల నియోగించెను.

ఇంగ్లండులో ఒక సంవత్సరమునకు ౧౦ లక్షల గోవులు, ౯౦ లక్షల గొఱ్ఱెలు, ౨౦ లక్షల పందులు చంపబడుచున్నవి. దీనివలన రాత్రింబవలు నిమిషమునకు ౨౦ ఘాతుక మరణములు జరుగుచున్నవని తెలియగలదు. అనుదినము చంపబడుచున్న వేనవేలు కుందేళ్లు, చెవుల పిల్లలు, కోళ్లు, బాతులు, పిట్టలు, విడిచిపెట్టినచో తేలిన లెక్కయిది.

క్రైస్తవదేశములలో ౧౦ లక్షల గోవులు, గొఱ్ఱెలు, పందులు ప్రతిదినము చంపబడుచున్నవి, అనగా దివారాత్రములందే పనిగా నిమిషమునకు ౯౦ లేక సెకండుకు ౧౧ జంతువులు చంపబడు చున్నవి.

## జంతుసంతతి క్షీణము

ఇంతకంటె ఘోరదృశ్యముండునా?

ఇట్టి జీవనాశనమువలన మనజాతికే నష్టము కలుగుచున్నది. ఒక చెట్టు చచ్చిపోయినదాని విత్తనము మూలమున ఆజాతి చెట్టును తిరిగి పుట్టించవచ్చును. ఆ చెట్టు అన్నివిధముల మొదటి వృక్షముల గుణవిశేషములు గలిగి యుండును. కాని జంతువులలో నట్లుగాదు. సంతతి క్రమముగా క్షీణించుచుండును. మంచిశక్తి సామర్థ్యములుగల గోవులదూడలు, నాలుగు తరములు గడచు సరికి, తొందరకే గలిగియుండవు. ఇట్లు జంతుహింసవలన మంచి జంతుక్షయము, నష్టముగలుగుచో, వృక్షనాశనమువలన అంతటి నష్టము కలుగజాలదు.

## జంతుక్షీణము

నిరంతర జంతుహింసవలన పాశ్చాత్యదేశములలో కొన్నిజాతి పక్షులు, జంతువులు లోపించిపోవుచున్నవి. ఇది గమనించి ప్రభుత్వమువారు వాని నివాసమునకై ప్రత్యేక సౌకర్యములు కలిగించుచు, వాని నధికదండనార్హముగు తప్పక కాపాడుచు, వానిని పోషించుచున్నారు. ఇట్లు అమెరికాలో అడవి దున్నలు, లేళ్లు కొఱకు కొన్ని అడవులను ప్రభుత్వము వారు ప్రత్యేకించియున్నారు. ఇంగ్లండులో నొక జాతి అందమయిన పిట్టలను చంపుట నొకతప్పుదనముగ శిక్షించుచున్నారు. నిరంతరము జరుగు వేటవలన స్వర్గలోకపక్షి (Bird of Paradise) యను బంగరు నొక అత్యద్భుత విహంగజాతి, మువ్వన్నె ఆఫ్రికా మధ్యమారణ్యములలో ఎక్కడనో ఒకటి రెండు తప్ప, పూర్తిగ నశించినది. ఇట్టింకెన్ని జాతుల కీటకములు నాశనము పొందెనో ఎవరెరుగుదురు!

---



---

## హుజూరాబాదు

విద్యాశాఖ నాజము సా॥ గారు

సుమారు ౩౬ సంవత్సరములు విద్యాశాఖయందు ఉద్యోగము సల్పిన శ్రీయుత శివారెడ్డి గారి యన్న (నాజము తాలీమాత్) గారు ౧ ఫర్వర్ది ౧౩౩౬ సాలునుండి ఉపకార వేతనము గైకొనిరి. వీరు ఈశాఖయందెట్లు పనిచేసినది వివరించుట అనవసరము. ఆరంభమున కొద్ది వేతనమున నియమింపబడి ఉపకారవేతనము వరకు పెద్ద ఉద్యోగమున నియమింపబడుటయే వీరి పనికి తార్కాణము. అధికారులందరు వీరి పనికి సంతోషించుచుండిరి. వీరింతకాలము పనిచేసి ఉపకార వేతనము గైకొనుట సంతోషదాయకము. పరమేశ్వరుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యములు నొసంగుగాక

---

## ఉత్సవము

(స్వకీయ విలేఖరి)

దేవీ నవరాత్రులు

ప్రభవనామ సంవత్సర ఆశ్వీజ శు ౧ నాడు శ్రీయుత సేనాని లక్ష్మణరావు, రామచంద్రరావుగారు దేవీ నవరాత్రములు వాడుక ప్రకారము ప్రారంభించిరి. జయప్రదముగా కొన సాగుచున్నవి.

బ్ర॥ శ్రీ॥ కోటవ్వనిరామశాస్త్రిగారు కొన్ని అనివార్య కారణములవల్ల ఆశ్వీజ శు. ౭ సోమవారమునాటినుండి ప్రారంభించి యున్నారు.

## వివిధ విషయములు

### భరతపూరు సంస్థానము

భరతపూరులో ఇండియా దొరతనము వారు ఏర్పాటు చేసిన దివానుగారగు మెకంజీగారు తమ కార్యములో ప్రవేశించిరి. వీరి రాక తెలిసిన దేశసేవా తత్పరుడగు అధికార్జీగారు దేశము వీడవలసి వచ్చెను. కొలది కాలము క్రిందటి నుండియు సంస్థానము నుండి పలుగురు ప్రముఖులు తరిమివేయ బడుదురనియు, కొంత మంది ఉద్యోగులనుండి బలవంతముగ ఉద్యోగ రాజీనామాల గొందురనియు వదంతులు చెలరేగెను. తుదకు 15 వ తేదీని అధికార్జీగారిని సంస్థానము నుండి బోనాడిరి. వీరు సంస్థానశాసనసభలో సంఘ సంస్కరణ శాసనము వంటి ప్రజాహిత శాసనములను ప్రవేశపెట్టుటకు కారకులైయుండిరి. వీరు మోటారులో గృహము వీడిపోవుచుండ వేలకొలది ప్రజలు వెంబడించిరి. రైల్వేస్టేషనులో పూలదండ వేయుటరి యనేకులు కంట తడిపెట్టిరి.

ఫిబ్రవరి 20 నాడు కామన్సు సభలో భరతపూర సంస్థాన పరిపాలనములో ప్రభుత్వము వారు జోక్యము కలుగ జేసికొన్న విషయము ను మాంటీగుగారు సవిస్తరముగ తెలుపగోరిరి. భరతపూర మహారాజు పాలనమున సంస్థానము అప్పులపాలగుటయేయని ప్రభుత్వము వారు ప్రత్యుత్తరము నిచ్చిరి. ఆర్థిక పరిస్థితులు ఘోరముగ నుండుటచే సంస్థానము కల్లోలములోనికి దిగుటచే ఇట్లు చేసిరనిరి. విచారణ సంఘము నియమించెదమని ప్రభుత్వము వారు చెప్పిన కమిషనుతో పనిలేకుండ సంస్థానము బాగుచేయు పనుల నేర్పాటు చేయవలెనని మహారాజు గోరగా, ఆ విషయమును ప్రభుత్వము వారాలోచించు చున్నారనిరి.

### మిల్లరు కన్య మతాంతరీకరణము

మిల్లరు కన్యను హిందువుగానొనర్చుటకు పూనుకొనిన వారికి ప్రాణహాని కలదని బెదరించుచు హోల్కారు మహారాణీగారు సంతకముతో పూనా జాదవ మిషన్ వారికి జాబు వచ్చెను.

### 3 నెలలకు 7 లక్షల రూపాయల ఫీజు

దేశీయ సంస్థానాధిపతుల హక్కులు, స్వత్వములు గూర్చి బట్లరు కమిషను ముందర వాదించుటకు రప్పించిన సర్ లెస్లీ స్కాటు గారి ఫీజు ప్రపంచమున యింతవరకెవ్వరికిని పొందలేదు. ఒడంబడిక ప్రకారము 52 వేల పౌండ్లు ఫీజును, దినమునకు 200 పౌండ్లు అలవెన్సును ఇవ్వవలెను. వారు ఇండియాలో ఈ పనిలో 3 నెలలుండిరి. వీరికి లెక్కల ప్రకారము మొత్తము 70 వేల సావరనులు లేక 7 లక్షల రూపాయిలు చిక్కెను. వీరు డిసెంబరు 29 తేదీని లండనులో బయలుదేరిరి. ఏప్రిలు నెల ఆరంభమున తిరిగి లండనుపోవుదురు.

### బొంబాయి శాసన సభ

ఫిబ్రవరి ౨౦ వ తేదీన బొంబాయి శాసనసభయందు ఆర్థిక సభ్యుడు 1928—29 సం॥ ఆదాయవ్యయపట్టికను ప్రవేశపెట్టుచు రాబోవు వత్సరము ఆదాయము అంచనాలు 1526 లక్షలు ఖర్చు అంచనాలు 1560 లక్షలు, లోటు 34 లక్షలు. 1927—28 సంవత్సరాంతము న 92 లక్షల లోటు కలుగునని తెలుపబడెను.

### బర్మాశాసన సభ

బర్మాశాసన సభలో ఆర్థిక సభ్యుడు రూ॥ 264,90870 లు, పార్లమెంటరీ గ్రాంటు నొసగవలసినదని ప్రతిపాదించినప్పుడు తల పన్నును వసూలు చేయుటకు ప్రభుత్వము నవలంబించుచున్న క్రూర చర్యలను గురించి తీవ్ర చర్చ జరిగెను.

### బెంగాలు శాసన సభ

ఈ శాసన సభయందు ఆర్థిక సభ్యుడగు మార్ గారు ఆయవ్యయ పట్టికను ప్రవేశపెట్టిరి. 1928—29 సం నకు ప్రస్తుత అంచనాల ప్రకారము ఆదాయము రూ॥ 10325 1000 లు. 118851000 రూ వ్యయము.

### సైమను సంఘము

సైమను సంఘమువారు కలకత్తా నుండి బెజవాడ గుండా మద్రాసునకు వెళ్లిరి. గుంటూరు బెజవాడ ఒంగోలు నందు సైమను సంఘమును బహిష్కరించుటకు గాను గొప్ప సభలు జరిగెను. హర్తాల్ కూడ జరుపబడెను.

---

## స్థానికవృత్తాంతములు

### మౌలానా షౌకతాలిగారు

అలీ సోదరులలో నొకరగు మౌలానా షౌకతలిగారు ఈ వారమున హైదరాబాదునకు విచ్చేయనున్నారని మహమ్మదలీగారి పత్రిక యగు "హమ్‌దర్దు" తెలుపుచున్నది.

### రెసిడెంటుగారు

వీరు ఈ వేసవికాలమంతయు నీలగిరి యందు గడుపబోవుచు ఇంతలో పలువురి వెడలనున్నారు.

### ఉస్మానియా కళాశాల

ఉస్మానియా కళాశాల ఈ రంజాను సెలవులందు తెరచియుంచబడునని తెలియుచున్నది.

### ఉపన్యాసము

నిన్న సాయంకాలము ౬ గంటలకు ఆర్య సమాజ భవనమున పండిత కేశవరావుగారు "సర్వస్వము" అను విషయముపై గంటకాలము ఉపన్యసించిరి.

### రెశిడెంటు సతి

బార్టను రెశిడెంటుగారి సతి నీలగిరినుండి హైదరాబాదునకు తిరిగి రానున్నారని తెలియ వచ్చెను.

---

### కేంద్రసంఘవార్తలు

#### కార్యదర్శి ఉద్యమప్రచారము

శ్రీయుతులు వరదరంగరావు, మాడపాటి రామకోటేశ్వరరావు (వరంగల్లులోని విఖ్యాత న్యాయవాదులు) పి. సూర్యనారాయణ శాస్త్రి చౌల్తేరి వరదరాజేశ్వరరావుగారు ఈ నెల సెలవులలో ప్రచార కార్యమును కొనసాగింప నిర్ణయించుకొని యున్నారు. శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు ఈ కార్యమున జిల్లాలకు బోవుదలచియున్నారు ఇదియొక మిక్కిలి శుభోదయముగ విషయము.

#### సూర్యాపేట

ఇక్కడి గ్రంథాలయమువారు గ్రంథాలయ సంఘము వారికి ఆర్థికసహాయము చేయ తలంచి అది నగరు గులకొండ ను సెలవులలో సూర్యాపేటలో గ్రంథాలయము లను, పరిషత్ స్థానిక గ్రంథాలయ సంఘ సభలు జరుపుటకు నిశ్చయించినట్లు తెలిసినది. సూర్యాపేటవారు ఈ మహాకార్యమును నిర్వహించుటకు ప్రశంసనీయములు. పూర్వమే సూర్యాపేటలో సభలు జరుప నిశ్చయింపబడియున్నవి కాని అవి జరిగిపోయినవి గాదు. ఇప్పుడు హైకోర్టువారు అట్టి ఆటంకమును తొలగించినందున ఈ సభలను జరుపుటకు సూర్యాపేటవారు పూనుకొనిరి. ఈ సందర్భమున కేంద్రసంఘ చతుర్థ సమావేశము జరుపు సదవకాశము కూడ కలుగగలదని తోచుచున్నది. ఈ సమావేశము ప్రకటనాంశములు వివరముగ ముందు తెలియగలవు.

మా. హనుమంతరావు
కార్యదర్శి

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర ఫాల్గుణ శు॥ ౪

శనివారము

## గద్వాల సంస్థానము

రాణీగారి కీర్తిప్రశంస

---

గతబుధవారము మహోత్సవ [illegible] నిజాము ప్రభుత్వమువారు పిత్రార్జిత అధి[illegible] సంస్థానమగు గద్వాల పాలనమును, [illegible] శ్రీ [illegible] శ్రీ రాణీగారి [illegible] రాష్ట్రమునందలి [illegible] దేశములోని హిందూ [illegible] [illegible] గద్వాల [illegible] ప్రభువుగారి [illegible] శ్రీ రాణీగారి [illegible] [illegible] నిర్దేశ్యమై యుండెను. అయినచో, [illegible] పెద్దవారై, [illegible] బుద్ధిమంతులై [illegible] వారికి సంస్థానము సంక్రమించవలెనని ప్రభువుగారి యుద్దేశమై యుండెను. ఈ విషయమును శ్రీ రాణీగారి పక్షము న ప్రభుత్వమువారికి విజ్ఞప్తియొకటి పంపుకొనబడెను. హిందూదేశములోని వివిధ ప్రాంతములందలియు, విద్యాధికులును, దేశసేవాపరాయణులును అనేక సంఘములును గద్వాల రాణీగారి విషయమున అన్యాయము జరుగుచున్నదనియు, ఈ సంస్థానము హిందూదేశములోని హిందూ విజ్ఞానమును ప్రోత్సహించుటయందు అనవరతము పని చేయుచున్నదనియు, రాణీగారికి సంస్థానము నప్పగించుట ఉత్తమమనియు తీర్మానములు పంపిరి. తుదకు ఇంగ్లాండు పార్లమెంటులోకూడ ఈ విషయమున ప్రశ్నలు ఉత్తరములు జరిగినవి. ఈలోగా మన ప్రభుత్వమువారు రాణీగారి హక్కులను గూర్చి విచారించుటకు ఒక విచారణ సంఘము నేర్పరచిరి. సుమారు రెండు సంవత్సరముల క్రిందట సంఘము వారు విచారణ సల్పి మన ప్రభువుగారి సన్నిధికి నివేదికను పంపుకొనిరి. కొంత ఆలస్యమైన దేకాని మొత్తముమీద మన ప్రభుత్వమువారు శ్రీ రాణీగారి హక్కులను గౌరవించి, వారి సంస్థానమును వారి కప్పగించుట కాజ్ఞాపించి ప్రభుత్వముయొక్క న్యాయబుద్ధిని తమ సదుద్దేశమును ప్రకటించిరి. గద్వాల సంస్థానము చిరకాలమునుండి హిందూ విజ్ఞానమునకు సాహాయ్యము నొసగుచు [illegible] సేవచేయుచుండినది. దీని మరల ప్రాప్త పదవి నొసగుట ప్రశంసార్హము. మన సంతోషము [illegible] శ్రీ రాణీగారికి తెల్పుచున్నారము. [illegible] అభివందనము? గద్వాల సంస్థానముయొక్క యశస్సు చిరకాలము శ్రీ రాణీగారి పాలనలో [illegible] వర్ధిల్లుగాక! శ్రీ రాణీగారును [illegible] ప్రోత్సాహకులుగ [illegible] గతి, ఆ భాగ్యనగరమునకు [illegible] కుదురుగాక!

[illegible]

గత వారము, శివరాత్రి దినమున, [illegible] సూర్యాపేట వాస్తవ్యులును, [illegible] [illegible] యాదవ [illegible] గుప్తగారి [illegible] రాష్ట్రములోని [illegible] దేశమునకు ఎంతయు నష్టదాయకమనుట నిశ్చయము. వీరు సుమారు (౩) వత్సరములకు పూర్వమే సూర్యాపేట యందొక వర్తక సంఘమును స్థాపించి వారికి వర్తకులయందు ఐకమత్యము [illegible] భావనము నెలకొల్పిరి. వీరి యుత్సాహమును తెలంగాణాలోని వైశ్యులందరిలో ఉత్సాహము కలిగించెను. వీరి ప్రయత్నమున అధికారుల పర్యటన సందర్భములో వర్తకులకు కలుగుచుండిన చిక్కులు కొన్ని తొలగిపోయెను. వీరు సూర్యాపేట లోని గ్రంథాలయమునకు స్థానిక వర్తక సంఘమునుండి వార్షిక సహాయము ద్రవ్యరూపమునను ఇతర విధములను లభింపజేసిరి. నాల్గు వత్సరములకు పూర్వము సూర్యాపేటయందు గొప్ప విద్యాసమ్మేళనము? [illegible] సభను సమావేశ పరపించి దేశీయులందు నూతనోత్సాహము కలుగజేసిరి. సుమారు రెండు వత్సరముల క్రిందట [illegible] సంఘముయొక్క చతుర్థ సమావేశము సూర్యాపేటకాహ్వానించి ఆ సందర్భమున ద్వితీయ గ్రంథాలయ మహాసభను, వ్యవసాయకుల సభను, స్త్రీ సభను, ఇతరములను, సమావేశ పరుపించి వర్తక సంఘము పక్షమున ద్రవ్యము వెచ్చించిరి. కాని కొందరు అధికారులచే [illegible] ఆ సభలు [illegible] చేయబడెను. మరల [illegible] వర్తక సంఘము వారిని ప్రోత్సహించి వీరు సూర్యాపేటయందు కేంద్రసంఘ సమావేశమును జరుప [illegible] యుండిరి. అట్టి సభలు మరల జరిగె [illegible] [illegible] చేయుటకు [illegible] లభించి యుండెను. ఇట్టి పరిస్థితులలో [illegible] [illegible] వైశ్యశాలలో [illegible] [illegible] పరలోకమునకు జేరి.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలుగుచున్నది [illegible] విచారము [illegible] [illegible] తెలుపుచున్నాము. ఈశ్వరుడు వీరి ఆత్మకు శాంతి కలిగించుగాక! [illegible] సూర్యాపేట వర్తకసంఘము వీరి [illegible] [illegible] నెలకొని దేశాభివృద్ధి యందు విశేషముగ [illegible], [illegible] కార్యములను నెరవేర్చుగాక!

# నాభా మహారాజుగారి ప్రవాస శిక్ష

## ప్రభుత్వమువారి నిరంకుశత్వము

ఫిబ్రవరి ౧౮ వ తేదీని నాభా మహారాజాగారి రాజద్రోహమున పాల్గొను చున్నారని నెడి మిషచే అరెస్టు చేసి, రహస్యముగ కొడైకెనాలునకు ప్రవాస మంపిరి. వారి మహారాజా బిరుదమును తీసివేసిరి. అలవెన్సు నెలకు ౨౫ వేలు నుండి ౧౦ వేలకు తగ్గించిరి.

ఫిబ్రవరి ౧౯ వ తేదీ రాత్రి ౧౧ గంటలకు అల [illegible] బాదునుండి లక్నో పోవుచున్న మహారాజా గారిని [illegible] స్పెషలు [illegible] వచ్చియుండెను. [illegible] రహస్యముగా [illegible] మహారాజాగారు [illegible] [illegible] పోయిరి.

### కొడైకెనాలు లకు

[illegible] మహారాజా గారికి [illegible] కొడైకెనాలుకు [illegible] స్పెషలులో [illegible] కొనిపోవ పడెను. బండి [illegible] రావాలు బండి [illegible] కొడైకెనాలు [illegible] వెడలిపోయెను. కాని మహారాజుగారు ఎక్కడ? వారెచ్చట ఉన్నారో [illegible] ఎవరును తెలియకుండెను.

### విపరీతపు గుప్తత

రాత్రి పన్నెండు గంటలగుచున్న పోలీసువారు [illegible] తమ [illegible] చూడ మొదలిడిరి. [illegible] స్పెషలు దూరముగనున్న ఒక గుప్తప్రదేశమున దానిని నిలిపిరి. [illegible] ఒక్క మొదటి తరగతి బోగితోను [illegible] రహస్యముగ బయలుదేరెను. నాభా మహారాజాగారు, పోలీసులు పరీక్షించి యుండిన మొదటితరగతి పెట్టెలో సుఖముగా నిద్రించియుండిరి. ఎక్కడికి ప్రయాణము?

### అనుచరులలో ఆందోళనము

మహారాజా గారి అనుచరులలో ఆందోళన ప్రబలెను. కొడైకెనాలు మొదలగు [illegible] అలహాబాదు నగరమునంతను గాలించిరి. చూడవలసిన చోటులన్నియు చూచెను, కాని ప్రయోజనము లేకపోయెను. తుదకు గత్యంతరము లేక పోలీసువారి దరిజేరి, యడిగిరి.

[illegible] అంతా తెలియజేస్తామని పోలీసు ఉద్యోగులు [illegible] బదులు చెప్పిరి. కాని యెంత వేసటుల వేచియుండిరి!

### బోగుపారి స్పెషలు బండి బూటకము

[illegible] ప్రభుత్వము [illegible] ప్రవేశించిరి. ఢిల్లీ [illegible] ప్రత్యేకముగా [illegible] స్పెషలుండెను. [illegible] కొందరి మహిమో!

### పుణ్య మార్గము

[illegible] గాలింపగా [illegible] నాభా మహారాజాగారు [illegible] స్పెషలులో ప్రవేశించెను. [illegible] నాభా మహారాజాగారు [illegible] బూటకపు స్పెషలు బండికి [illegible] మహారాజా [illegible] బయలుదేరెను

### దొంతనమువారి ఆజ్ఞాపత్రము

కాని ఈ రహస్య చర్యకు కారణమేమి? మహారాజాగారి నెచటికి గొంపోవుచున్నారు! ఏమిచేయనున్నారు? ఇండియా ప్రభుత్వమువారి ఆజ్ఞాపత్రము చూడుడు:—[illegible] నాభా సంస్థానముతోడి [illegible] తెంపుకొని, సమయమున [illegible] ప్రభుత్వమువారి యెడ రాజభక్తితో ప్రవర్తింతునని ఒప్పుకొని యుండెను. అట్లు చేయుటకును, రాజ్యమును విడిచిన [illegible] హక్కులను మార్చుటకును, రద్దు చేయుటకును ఒడంబడిక జరిగెను. కాని నాభా సంస్థానమును విడిచిన నాటినుండియు మహారాజా గారు [illegible] రాజద్రోహపు కార్యములలో పాల్గొనిరని స్పష్టముగా తెలియవచ్చినది. ఇట్లు ప్రవర్తించినచో దాని కలుగు దుష్పరిణామము మహారాజా గారికి పదేపదే తెలియజేసి

నను, వారు వారి [illegible] చేయలేదు. అందుచేత వారి మహారాజా బిరుదును [illegible] హక్కులు, సత్వములను రద్దుచేయుటకును; వారి అలవెన్సును నెలకు ౨౫ వేల రూపాయిల నుండి ౧౦ వేలకు తగ్గించుటకును; తిరిగి అనుజ్ఞ [illegible] కొడైకెనాలునద్ద నుండుటకును; ప్రభుత్వమువారాజ్ఞ యిచ్చిరని [illegible] నాభా సంస్థానపు గద్దె నెక్కుదురు."

### పూర్వ చరిత్ర

మహారాజా గారిని ప్రభుత్వమువారు శిక్షించుట [illegible] [illegible] నాభా మహారాజాగారి రాజ్యపదవికి [illegible] [illegible] సమయమునకు స్వయముగ, [illegible] రాజీనామా యిచ్చినట్లు ప్రకటించిరి. కాని నేడీ బూటకము బయలు పడినది.

# గ్రామ సమాచారములు

## మెదకు

[స్వకీయవిలేఖరి]

### రాకపోకలు

ఈవారములో సూపరింటెండెంటు గారయిన రాజా విశ్వేశ్వర్ చందుగారు ఇచటికి దౌరాకై విచ్చేసి తమ శాఖా వ్యవహారముల గొన్నిటిని విచారించుకొని వెడలిపోయిరి. జిల్లా సివిల్ సర్జను గారయిన మీర్జా రజాఖాన్ గారును దయచేసి యిచటి సర్కారు ఆస్పత్రి దర్శించి వెడలిపోయిరి

వెస్లియన్ మిషన్ అధ్యక్షులయిన రివరెండు పొసనేటు దొరగారు ఏడు మాసము లింగ్లండునకు బోయిరి. వారి స్థానమున సికింద్రాబాదు మిషన్ అధ్యక్షుడైన రివరెండు కొరుగారు పనిజేయుచున్నారు.

### బుద్ధి జాడ్యము

ఇచటి బాపయ్య లిరువురు వ్యక్తి విషయమైన తగవులాట లాడుకొనుచు మున్సిఫీలో కేసులొకరిపై నొకరు గావించుకొనిరని యిదివరలో దెలుపబడియుండెను గదా. ఇరు పక్షములవారి కేసులు మున్సిఫ్ గారు కొట్టివేయుచు వ్యక్తి సంబంధమయిన తగవులుండిన దివాని కోర్టుకెక్కవలయునని తీర్పు చెప్పిరి. ఇంతటితో నిరువురి ప్రయత్నములు, వెచ్చింపబడిన సొమ్ము వ్యర్థములయ్యె. వ్యవహార మెప్పటియట్లే వకీళ్ల యొద్దనే యున్నది. మున్సిఫ్ గారు సూచించినప్పుడైన రాజీ కుదుర్చుకొనిన నింత నష్టము సంభవించియుండదు. మనుజునకు మూర్ఖత్వము హాని చేయునో బుద్ధి జాడ్యమని ఉపాధ్యాయులయిన వీరలు గ్రహింతురుగాక!

### పరివర్తన పర్యవసానము

హైదరాబాదు రాజ్యములోని వెస్లియన్ మిషనువారి నలుబది సంవత్సరముల నిరంతర ప్రయత్న ఫలితముగ క్రమముగా నిప్పటికి ౫౦ ౦౦౦ వేల మంది హైందవుల క్రైస్తవులుగ మార్చ గలిగిరట! ఇంతటితో వారి పరివర్తన ముప్పున్యూ అంతము కాలేదు ఇంక విశేష పట్టుదలతో కొంత పరివర్తన ఫలితము లభించుచుండెను. ఆత్మబలహీనులనియు, నస్పృశ్యులనియు, పదభ్రష్టులనియు, విద్యావిహీనులనియు నిన్నియో విధముల గర్హింపబడి హైందవులచే నిరంతరము జూపబడు పంచములను మతమునుండి కొన్ని యేండ్ల క్రిందట మార్చుకొన్నను వారి విద్యాబుద్ధి మర్యాదల నలవాటు చేసి వారికి గొంత యోగ్యత గలిగించి వారు నీతిగ నుండి యుద్ధరించుటకు గావించుచున్న ప్రయత్నములు మాత్రము ప్రశంసా పాత్రములు ప్రతివారును ప్రాథమిక విద్య గలవారుగా మార్చబడిన వారినే యుపాధ్యాయులుగ సిద్ధము చేసి పంపుచుందురు కొన్ని కొన్ని కేంద్రములందు వైద్య సహాయమున కాస్పత్రులు పెట్టిరి. ఆ ఆస్పత్రులలో గ్రామస్థులకు చాల చౌకలో వైద్య సహాయము నిచ్చుచుండుటయు చాల ప్రశంసార్హము క్రైస్తవమత పత్రికలు చెప్పించియిచ్చి పత్రికా పఠనాసక్తి గల్గించిరి. స్కూళ్లలో స్కౌటు ఉద్యమము ప్రవేశపెట్టి వారి డిసిప్లిన్ పరోపకారా సక్తి నేర్పిరి. పారిశ్రామిక పాఠశాల నొకదానిని స్థాపించి యనాథ స్త్రీలకు వృత్తి గల్పించుటకై ప్రయత్నములు పూర్తియయినవి ప్రధాన స్థానమయిన యిచట మాధ్యమిక పాఠశాల నుంచినారు సికింద్రాబాదులో నున్నత పాఠశాల స్థాపించిరి. ఇన్ని ప్రయత్నముల ప్రేరేపించిన యభిప్రాయ మెట్టిదయిన నాయా సంస్థల సేవ యంగీకార యోగ్యము. కాని యీమధ్య మిషను వారి దృష్టి పథమీ యభిప్రాయము ప్రబల్యన్నీకి నుండి బహిరంగము గావించినది వారు వర్ణ హిందువుల మార్పులకై ప్రయత్నములు గావించుచున్నారు అందులకై కొన్ని మార్పుల త్యావసరమయి నందున వాని గావింప మొదలిడినారు. ఇదివరకు దమ మతమున గలసిన వారికిని, వారలు చదువుకొను బాలురకు గొంత సొమ్ము నిచ్చు వాడుకకలదు. బడి పిల్లలకు నెల కింతయని యేర్పాటు. అట్టి యేర్పాటు దొలగింపవలయునని వారి యభిప్రాయము. దీనివలన గొంత యసంతృప్తి బయలుదేరును. పరివర్తన పర్యవసానము తరచిచిరేయ యగును

### మోటారుసర్వీసు

మెదకునుండి అక్కన్నపేటకు బోవు మోటారు సర్వీసులో సాయంత్రము ప్రిప్పలో టప్పాగూడ బోవును ఇంటినుండి టప్పా నయిదుగంటలకు నిత్తురు అక్కన్నపేటకు బోవుట కేబది నిమిషములు బట్టును సికింద్రాబాదునకు బోవు రైలాలస్యము గాకపోయిన ౬ గం ౧౦ నిలకు వచ్చును కావున మోటారుబోవుటకు రైలు వచ్చుటకు మధ్యకాలము నిలవ్యవధి మూర ప్రదేశములకు బోవువారు వేగుగా టిక్కెటు గొనవలచిన లభింపదు రైల్వే నిబంధనల ప్రకారము నేరుగా టిక్కెటు దిసికొన గోరువా రర్ధగంటకు ముందే యిచట నుండవలయు సాధారణ చాల యుండిన గాని జన మెక్కు వుండిన గాని టిక్కెట్టు రైలు దొరకుట కష్టము మోటారునకు మధ్య ప్రమాదము సంభవించినచో జక్కబడుటకే కనిస మర్ధగంట కుపసరముగుటచే రైలుమాట మరచవచ్చును టప్పా రాత్రి బండిలో పోవునది యగుటచే నది యందదను ఒకసమయమైన కావున మోటారు నరగంటకు ముందు స్టేషను యొద్ద జేర్చు టవసరము టప్పా రాత్రి సబుడులో దీసికొనిబోయిన నట్టిది యుండదు అందువలన మోటారు సర్వీసువారు టప్పా శాఖవారితో టప్పా రాత్రి యొనిమిదిగంటల సబుడున కేచ్చునటు లేర్పాటు గావించుకొని సాయంత్రము ప్యాసింజరుల ౫ గం ౩౦ నిలకే అక్కన్నపేట జేర్చుట కేర్పాటు జేయుదురు గాక యని కోరుచున్నాము

## ఏలూరు

(విలేఖరి)

బెజవాడ ఏలూరుల మధ్యలో కట్టుబడుల మార్చినెల మొదటి తేదీనుండి నడపు నేర్పాట్లు జరిగినవి. ఎక్స్ప్రెస్ మెయిల్ పోవుబోకలు ఇకముందు నడచును ఉదయము ౭ గంటలకు బెజవాడనుండి లారీలు బయలుదేరును. మరల ౯ గం. తిరిగిపోవును. మరల సాయంత్రము ౬ గం. బయలుదేరి ౭ గం తిరిగిపోవును. దీని వలన చాలమంది ప్రయాణీకుల యిక్కట్లు తీరినవి.

## కొడంగల్

### కేశవవాచనాలయము

ఈ యూరనొక గ్రంథాలయమును స్థాపించుటకెన్నియో మార్లు ప్రయత్నములు సలుపబడెను ఎందుచేతనో చందాదారులు నెన్నికయని చెప్పిన కొన్ని నెలలలోనే చందాధనమును చెల్లించి తరువాత నాపివేసి యందువలనే ప్రయత్నములు పూర్తిగా కొనసాగలేదు.

తరువాత నామిత్రుడైన రాఘవా చార్యులతో గలిసి చుట్టుపట్ల పల్లెటూళ్లలో దిరిగి కొంతసొమ్ము గూర్చి, కృష్ణాపత్రికను, స్వధర్మ యను మహారాష్ట్ర పత్రికను దెప్పించుచు, మావద్దనున్న కొలది గ్రంథములతోనే, విజయదశమినాడు పై పేరుతో నొక వాచనాలయమును స్థాపించితిమి.

నా యింకొక మిత్రుడగు లక్ష్మణమాస్టరు గారి సూచనపై విద్యార్థులను ప్రతి శుక్రవారమునను, పై సామానులను పెట్టెలను పట్టుకొని యింటింటికిని బంపువారము అందువలన కొంతసొమ్ము వసూలైనది. కొందఱు చందాదారులు గూడ చేరినారు. ఇచ్చటికిప్పుడు వచ్చుచున్న పత్రికలు.

తెలుగు భాషవి

౧ కృష్ణాపత్రిక ౨ భారతి.

మహారాష్ట్ర భాషవి.

౩ స్వధర్మ. ౪. శ్రద్ధానంద.

౫. చిత్రమయజగత్ ౬ నవాకాల్ దిన పత్రిక.

౭. ఒక కన్నడియును, కన్నడభాష పత్రిక.

గ్రంథములు సుమారు ౧౦౨ కలవు

ఈతారీఖు వరకు జమ ౭౬ రూ.

---

ఖర్చు ౫౭ రూ.

నిలువ రు. ౧౯

చందాదారుల సంఖ్య ౧౯ కార్యనిర్వాహకులు౧౦

స్వయంసేవకులు ౧౬

వీరందఱును ప్రతిసభకును వచ్చితీర వలయును.

ప్రతినెలకొక సార్వజనిక సభసమావేశమగుచుండును.

ఇట్లు

విఠలాచార్య అక్కి

కార్యదర్శి.

---

# పరితాపకరమా!! పరిహాసాస్పదమా!!!

శ్రీ. అ. పద్మనాభ అయ్యంగార్

(మొహతమీమ్ జిరాయత్)

మనదేశపు పశువులు పూటకు శేరు పాలు కూడ నివ్వవట! ఇంగ్లీషు దేశపు పశువులు పూటకు పదసైను శేర్ల పాలకు తక్కువ గాకుండ నిచ్చునట

దీనికి కారకులెవరు? చేయవలసినదేమి? నేను గత సంవత్సరము. మెదకునకు డారా వెళ్లియుంటిని అచ్చట నీ క్రింది విషయములు నాకు తెలియవచ్చినవి

౧౩౩౫ వ ఫసలీలో మెదకు తాలూకాలో సేద్యమైన విస్తీర్ణము —

| | | |
|---|---|---|
| 98,952 | ఎకరములు | ధాన్యపు పంటలు |
| 6,496 | ,, | పప్పు దినుసులు |
| 5,508 | ,, | నూనె గింజలు |
| 2,284 | ,, | దూది, నార, దినుసులు |
| 1,872 | ,, | తోట పంటలు |

1,10,067 ఎకరములు.

ఇందువలన ప్రతి సంవత్సరము నూటికి అయిదు పాళ్లకంటె నెక్కువ భూమి నూనె గింజల ఉత్పత్తి చేయుటలో వినియోగింపబడు చున్నదని తెలియ గలదు.

౧౩౩౬ వ ఫసలీలో

| | | |
|---|---|---|
| 17,629 | పల్లాల | నేల సెనగలు |
| 7,176 | ,, | నువ్వులు |
| 5,807 | ,, | అవిసెలు |
| 1,874 | ,, | ప్రత్తిగింజలు |
| 578 | ,, | ఆముదాలు |
| 828 | ,, | కట్టె నువ్వులు |

58,286 పల్లాల నూనె గింజలు మెదకు స్టేషను నుండి ఎగుమతి చేయబడినవి (ఇతర ఎగుమతులు సంగతి యిచట ప్రస్తుతము) నూనె గింజలు సాధారణముగ పల్లా కు 24 లు అమ్మబడినట్లు ప్రతి 7, 8 లక్షల రూప్యములకంటె జాస్తి వెల గల నూనె గింజలు మెదకు వంటి చిన్న స్టేషను నుండి వెడలి పోవుచున్నవి ఈ గింజల నుండి నూనె తీసి నూనెను గింజలకు బదులు ఎగుమతి చేసిన యెడల 8 లక్షల రూప్యముల కంటె నెక్కువ ధర వచ్చుటయేగాక 1,716 బారువుల తెలకపిండి కూడ నిల్చును ఇది పశువుల కాహారము ను, పిమ్మట భూమికి సారము కలుగజేయునదియును అగును. దీనిలో 400 బారువుల అమ్మోనియం సల్ఫేటు కంటెను, 800 బారువుల పొటాసియం నైట్రేటు కంటెను మించిన సత్తువ గలదు. ఈ రెండు కృత్రిమ ఎరువులును యిరువది లక్షల రూప్యముల కంటె తక్కువ వెలకు దొరకవు. అట్టియెడ భూమికి తెలక పిండి సత్తువ నిచ్చునట్లు ఈ కృత్రిమ ఎరువులు సత్తువ నివ్వజాలవు, ఇది పశువుల కాహారముగను గాబోవవు

మెదకు వంటి యిట్టి చిన్న స్టేషను నుండి ప్రతి ఏడు యింత భూసారమును పశువుల ఆహారము ను వెడలి పోవుచుండ దేశము మొత్తమునుండి ఇంగ్లీషు దొరతనము నాడు వచ్చిన యీనూట ఏబది సంవత్సరములుగ నెంత బయట బోయినదో చదువరులే యూహింతురుగాక

పశువులకు తెలకపిండిని ఆహారముగ నిడిన అవి విస్తారము పాలిచ్చునను నది అందరు ఎరిగినదియే ఎడ్లకు తెలకపిండిని ప్రతిదినము పెట్టిన, నవి కండ పెరిగి బలము కలవి యగునని కాపులందరికి తెలియును ఆముదపు పిండి మొదలగునవి భూమికి విశేష సత్తువ నిచ్చుననియు, వరిపైరు చేయువారును, చెఱకు తమల పాకు తోటలవారును దానిని విస్తారము వాడుదురని యు పత్రికల ద్వారా వారలెల్లరకు విదితమే

ఇటుల కోట్ల కొలది రూప్యముల వెలగల సత్తువ పదార్థములు ప్రతియేడు పెద్ద ప్రవాహమువలె దేశమునుండి తరలిపోవుచు వానికి బదులు భూసారము గాని పశువులకు బలము కలుగజేయు పదార్థములుగాని ఏవియు, ఇతర దేశములనుండి రాకుండ నుండ దేశమెంతకాలము నిభాయించ గలదు?

దేశపు సత్తువనంతయు నిటుల విదేశములపాలు చేయుచు, ఇతర దేశములవలె నిచ్చట పైర్లు పండుట లేదనినను, ఆదేశపు పశువులవలె నీదేశపు పశువులు పాలిచ్చుట లేదనినను, ఇతర దేశములవలె నీ దేశపు ధనవంతులును ప్రజ్ఞావంతులును కారనినను, ఎవరు ఏమి చేయగలరు? ఇది ఎవరి తప్పు?

రెండుకాసుల కొరకై భూసారము నంతయు పాడు చేయుచుండు కాపుల ననవలయునా! బస్తాకొక పైసా వచ్చినను చాలును వదలిపెట్టి వాల్యాటు కంపెనికో ఏరాయి అందుచున్నాడో మనర్తులకు చెందవలసిన ఆదాయమంతయు ధారపోయుచుండు స్వదేశ వ్యాపారుల ననవలయునా! మహమ్మదీయ సుంకములు క్రమముగ వచ్చుచుండు వరకు మనకేమని మౌనము వహించియుండు రాజకీయోద్యోగుల ననవలయునా! ఎవరిపని వారికి మనకీ జోలి ఏమిటికి అని మిన్నకయుండు తదితర విద్యా పారంగతుల ననవలయునా!

ఈ తాలూకాను ఏకదేశము మన భాగ్యముల గలుగజేయు పద్ధతి న్యాయము లెట్టివో తెలిసికొనగలిగి, ప్రయోజనకరముగ నడిపించగల ఎన్ని వ్యవసాయిక పరిశోధన శాలలుండినను, ఎన్ని వ్యవసాయాధికారులు ఏర్పడినను దేశమున కేమియు ప్రయోజనము లేదు భూసారమును గాని, సృష్టించలేరు.

భూమినుండి పైర్లు గ్రహించిన మూల పదార్థములు మరల భూమికి చెందవలయును. అట్లు చెందని యెడల పంటలు క్షీణించును. పశువులు కృశించును. జనులు బలహీనులును మందమతులును నయ్యెదరు. ఈ మూల పదార్థము లిచ్చుట నుమియగుచుండునో అచ్చట భూములు సస్యశ్యామలములగును. పశువులు వృద్ధిగాంచి క్షీరములు సమృద్ధిగ నిచ్చుచుండును జనులు దృఢగాత్రులును, బుద్ధిమంతులు, శౌర్యవంతులు నయ్యెదరు. ఇది వ్యవసాయిక ఆర్థిక న్యాయము. దీనిని పాటించక ,,అచ్చటి పంట యిచ్చటి పంటల కంటె నాలుగింతలు హెచ్చు అచ్చటి పశువు యిచ్చటి పశువుల కంటె పదింతల పాలిచ్చు'' నని ప్రలాపించు చుండిన నేమిలాభము మనము చేయు కర్మలకు ఫలము లు తప్పునా!

మనము తూష్ణీంభావముతో నూరకుందుమేని, విదేశీయులు వచ్చినంత ,,రాఁటరా పల్లెకోటి పిడా'' అను వచనమును ప్రమాణముగ గొని సాధ్యమైనంత సరకును చేర గొట్టుకొను చుందురు కాన అస్మద్దేశీయులారా! మేలుకొనుడు! మేలుకొనుడు!! మేలు కొనుడు!!!

## సూర్యాపేట

### శ్రీయుత యామా అరవయ్య గుప్త గారి నిర్యాణము.

(విలేఖరి)

సూర్యాపేట విఖ్యాతవణిజులును, వర్తకసంఘాధ్యక్షులునునగు శ్రీయుత యామా అరవయ్య గుప్త గారు ప్రభవ సం. మాఘ బ. ౧౩ ఆదివారము (మహాశివరాత్రి సాయంత్రము ౯ గంటలకు) పరలోక ప్రాప్తులైరి. వీరిని, అరవపల్లి క్షేత్రమునకు వెళ్లియుండుట మాఘ బ ౧౦ ఆరోజున జ్వరపీడితులగుటచే, సూర్యాపేటకు తీసుకొనివచ్చి మిషను ఆసుపత్రిలో నుంచిరి, డాక్టరెంతయో శ్రద్ధతో ఉపచారము చేసిరి. తుదకు ప్రభవ సం. మాఘ బ ౧౩ రాత్రి ౯ ఘంటలకు ఆసుపత్రియందే మరణించిరి. యంతట తక్షణమే గ్రామములోని వైశ్యులనేకులు వెళ్లి వారి శవమును స్వగృహమునకు చేర్చిరి.

ఆ రాత్రి యంత్యక్రియలు జరిపినచో వారికి జరుగవలసిన గౌరవము జరుగదని యారాత్రి నాపివేసిరి. ప్రభాతమగుసరికి జనులు గుంపులు, గుంపులుగ రావనారంభించిరి. సుమారెనిమిది గంటలకు శవమును స్నానము జేయించి యూర్ధ్వ పుండ్రములు అలంకరించి మెడయందు పుష్పమాలవైచి భాగూపతమును వేసిరి. అంతట శవమును బుక్కా, గులాబు, అత్తరు చల్లి వాహనముపై నుంచి ముఖ్యవీధులనుండి తీసుకవెళ్లుచుండ, ఒక ఫర్లాంగు వరకు జనులు నిండియుండిరి. పుష్పములు చల్లుచుండ వాయిద్యములు మ్రోగుచుండ, భజనసమాజీకులు హరినామస్మరణ జేయుచుండ, జనులయొక్క "గోవిందా" యను వాక్యములు మిన్నుముట్టుచుండ, ఖర్జూరఫలములు పైసలు చల్లుచు శవవాహనము ముఖ్యవీధులగుండా తిరిగించి తొమ్మిది గంటలకు మూసీనది శ్మశానవాటికకు తీసుకరాబడెను. శవము నుంచిన ఎమ్మట శ్మశానవాటికకు నా దహనము గావింపబడెను. అంతటితో అగ్నిహోత్రునకు నర్పింపబడెను. పుత్రులందరు దేవోత్సవములు చేసిరి. వారి ఉత్తరక్రియలు ముందు సాంగముగ జరుపబడెను. వీరు పెద్దవారై దానధర్మములు జేసిరి. సకల జనులకు ధనసహాయకులుగ నుండి వ్యాపారమునందు ప్రఖ్యాతి గాంచిరి. ప్రభుత్వోద్యోగుల చేతను ప్రజల చేతను గౌరవింపబడుచుండిరి. సూర్యాపేట వర్తకసంఘమును స్థాపించి, దాని అధ్యక్షపదవి వహించి సంఘము నెంతయో వృద్ధికి తెచ్చినవారు. వీరికి నలుగురు పుత్రికలు, ముగ్గురు పుత్రులు గలరు. ముఖ్యముగా సూర్యాపేట వైశ్యులకు, పురజనులకు నొక గొప్పనాయకుని గోల్పోయిరని చెప్పవచ్చును. దుఃఖసాగరమున మునిగియున్న వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు, వారి ఆత్మకు శాంతి నొసగుటకు భగవంతుని ప్రార్థించుచున్నాము.

## విశేష ఆర్యవైశ్య మహాసభ

ఈ క్రింది చిత్తు తీర్మానము నాలోచించుటకు 1928 మార్చి 25వ తేది ఆదివారము పగలు 3 గంటలకు మద్రాసు, జార్జిటౌన్, కాశీ చెట్టి వీధిలో దక్షిణ ఇండియా వైశ్య సంఘ కార్యస్థానమగు హాజారములో విశేష ఆర్యవైశ్య మహాసభ సమావేశమగును. ఆర్యవైశ్య ప్రతినిధులందరు దయచేయ ప్రార్థితులు. మహాసభకు రాజాలని వారు ఈ చిత్తును గురించి తమ యభిప్రాయములు వ్రాతమూలముగ పంపకోరబడుచున్నారు.

### చిత్తు తీర్మానము

ఆర్యవైశ్య విద్యార్థులు విదేశములందు విద్యాభ్యాసము చేయుటకు వేతన నిధిని ఏర్పాటుచేయవలెను. (1) ఈ నిధికి "ఆర్యవైశ్య విదేశ విద్యార్థి వేతన నిధి" అని పేరు ఉండవలెను. దీని కార్యస్థానము మద్రాసులో నుండవలెను. (2) బ్రిటను, అమెరికా, జపాను, మున్నగు విదేశములలో విద్యాభ్యాసము చేయుటకు ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రోత్సాహము కలిగించి సహాయము చేయుటయే ఈ నిధియొక్క యుద్దేశము. (3) ఆర్యవైశ్యులు స్వంతముగా ఇచ్చు విరాళములు, ఏదైన నొక పనిని నిర్వహించుటకు తాత్కాలికముగా ఏర్పడు సంఘములు ఇచ్చు విరాళములు, ఆర్యవైశ్య శాశ్వత ధర్మసంస్థలు మాసమాసమునకు గాని సంవత్సరమున కొకసారి గాని ఇచ్చు చందాలు మొదలగునవి చేరి ఈ నిధి యేర్పడవలయును (4) ఈ నిధియొక్క సాధారణ పరిపాలన సామాన్య సభయందు ఉండవలయును. ఈ సామాన్య సభ—(1) ఒకసారి రు 100 లకు తక్కువ గాని విరాళము ఇచ్చువారును, (2) రు 100 లకు తక్కువ కాని విరాళమును ఇచ్చు తాత్కాలిక సంఘముల తరపున సంఘమున కొక్కరు చొప్పున శాశ్వతముగా ఎన్నుకొనబడిన ప్రతినిధులును, (3) మాసమునకు రు 10 లకు లేక సంవత్సరమునకు రు 100 లకు తక్కువ కాని చందాను చెల్లించు శాశ్వత ధర్మసంస్థలు, వారు చందాలు చెల్లించుచుండు నంతకాలము వారు నిర్ణయించు ప్రకారము, సంస్థకొకరి చొప్పున ఏర్పరచిన ప్రతినిధులును, సభ్యులుగ నుండవలయును (4) ఆర్యవైశ్య మహాసభలలో అధ్యక్షపదవిని వహించినవారందరు కూడ ఈ నిధికి సభ్యులుగ నుండవలయును (5) ఈ నిధియొక్క ముఖ్యపరిపాలన, సాధారణ సభవారి యధికారమునకు లోబడి, ఒక నిర్వాహక వర్గమునందు ఉండవలయును. ఈ నిర్వాహకులు మూడు సంవత్సరముల కొకసారి సాధారణ సభ వారిచేత ఎన్నుకొనబడవలయును. మొదటి సంవత్సరము నడిచిన వెంటనే ముగ్గురు నిర్వాహకులును, రెండవ సంవత్సరము గడచిన వెంటనే మరి ముగ్గురు నిర్వాహకులును తమ స్థానములను విడువవలయును. కాని వారు మరల ఎన్నుకొనబడదగియుందురు. ఏ ముగ్గురు స్థానములను విడువవలసినదియు నిర్వాహకవర్గమువారు చీట్లు వేయుటవలన నిర్ణయించవలయును. (6) నిర్వాహక వర్గమువారు విరాళము చేయు ధనమును వారు గవర్నమెంటు, లోకల్ మ్యునిసిపల్, పోర్టుట్రస్టు, రైల్వే, మొదలగు పత్రములమీద గాని, కోఆపరేటివ్ బ్యాంకులలో గాని, మద్రాసు పట్టణములోని స్థిరాస్తి ప్రథమ తనఖామీద గాని, పెట్టవచ్చును (7) నిర్వాహక వర్గమువారు నిర్వాహకులలో నొకరిని అధ్యక్షునిగను మరియొకరిని ఉపాధ్యక్షునిగను ఎన్నుకొనవలెను. కార్యదర్శిని కూడ నియమించవలెను, కాని కార్యదర్శి నిర్వాహక వర్గములో చేరినవాడుగ నుండ నక్కరలేదు. నిర్వాహక వర్గము వారు తమ సభా కార్యక్రమమును నిర్ణయించుటకును, నిధి కార్యములు నిర్వహించుటకును, వేతనములు ఇచ్చుటకును, తగిన నిబంధనలు ఏర్పరచుకొనవలెను (8) వేతనములు ఇచ్చుటలో, వానిని పొందువారు సులభమైనట్టియు అనుకూలమైనట్టియు పద్ధతులమీద వేతన ధనమును తిరిగి నిధికి ఇచ్చివేయు పద్ధతిమీద ఇవ్వవలయును

తుం. భగవన్తగుప్త,
ఆర్యవైశ్య మహాసభాధ్యక్షుడు.

టి. ఆదినారాయణ సెట్టి,
ప్రధానకార్యదర్శి.

డి. పి. చెన్నకృష్ణ సెట్టి,
కోశాధిపతి.

## అమ్మకమునకు మంచిభూమి

### హిమాయత్ సాగరు ప్రాజెక్టు క్రింద

(1) 10 ఎకరములు (5 ఎకరములు తరి 5 ఎకరములు ఖుష్కీ) హైదరాబాదునకు పడమర 6 మైళ్లలో నున్న బుద్వేలు గ్రామములో నున్నది. ఖరీదు ఎకరము 200 రూ॥ వంతున రూ॥ 2000 వచ్చినచో చాల బాగున్నది

(2) 12 ఎకరములు, (7 ఎకరములు తరి + 5 ఎకరములు ఖుష్కీ) హైదరాబాదు, సికింద్రాబాదునకు 5 మైళ్ల తూర్పున యున్న ఉప్పల్ గ్రామములో మోటి కాలువ క్రింద నున్నది హైదరాబాదు డ్రయినేజి సాగుచుండుటచే ఖరీదు ఎకరము 125 రూ॥ వంతున రూ॥ 1500.

(3) (40 + 80) మొత్తము 120 ఎకరముల ఖుష్కీ భూమి రెండు స్థలములలో, ఘట్‌కేసర్ రైలు స్టేషనుకు 5 నుంచి 6 మైళ్ల తూర్పున యున్న యేదులాబాదు గ్రామములో యున్నది ఖరీదు ఎకరము 30 రూ॥ వంతున రు 3600

వివరములు కోరువారు, ఇంగ్లీషులోగాని, తెలుగులోగాని వ్రాయవలెను.

డి. శ్రీయోగానందరావు నాయుడు
3382 రజమెంటలు బజారు,
సికింద్రాబాదు.

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.